జగన్మాతా.. పాహిమాం..

మన్సూరాబాద్: మహిషాసురమర్దిని రూపంలో శ్రీసాయినగర్ కాలనీలోని దుర్గాదేవి దేవాలయంలో అమ్మవారు



ఆర్కేపురం: గ్రీన్‌హిల్స్ కాలనీలో దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు



బడంగ్‌పేట: సిర్లాహిల్స్ కాలనీలో.. ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి



సైదాబాద్: మహిషాసురమర్దినిగా విజయదుర్గా దేవాలయంలోని అమ్మవారు

సైదాబాద్: విజయదుర్గామాత ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, సైదాబాద్ మాజీ కార్పొరేటర్ స్వర్ణలతారెడ్డి, తదితరులు

ఎల్బీనగర్: రాజరాజేశ్వరి దేవిగా మోహన్‌నగర్ చితారమ్మ మాత

కందుకూరు: రాచలూరు దేవాలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద పూజలు నిర్వహిస్తున్న దుర్గామాత దీక్షను చేపట్టిన భక్తులు, పూజారులు

మన్సూరాబాద్: ప్రత్యేక అలంకరణలో అమ్మవారు



మలక్‌పేట: దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీదుర్గామాత యూత్ అసోసియేషన్ మండపంలో మైత్రికమిటీ కన్వీనర్ లింగాల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజలకు హాజరైన మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేశ్, శివకుమార్, కె.బాబుగౌడ్, యాదిగౌడ్, పాషాబాయి తదితరులు

సైదాబాద్: మహిషాసురమర్దినిగా మలక్‌పేట హరిహర మైసమ్మ క్షేత్రంలో అమ్మవారు

ఆర్కేపురం: గ్రీన్‌హిల్స్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో అమ్మవారికి పూజలు నిర్వహించిన చిలుక ఉపేందర్‌రెడ్డి, పుష్పలతారెడ్డి, సతీశ్‌గౌడ్, పగిళ్ల భూపాల్‌రెడ్డి, ముప్పిడి లింగస్వామిగౌడ్, వేణు, రాఘవరెడ్డి, నరసింహారావు, సుబ్బరావ్, శంకర్‌రెడ్డి, ప్రకాశ్ తదితరులు

సైదాబాద్: కంచన్‌బాగ్ పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజలో పాల్గొన్న ఇన్‌స్పెక్టర్ బి.శేఖర్ రెడ్డి, సిబ్బంది తదితరులు.

ఆస్మాన్‌ఘడ్ జలమండలి డీజీఎంగా హస్మత్ అలీ

సైదాబాద్, అక్టోబర్ 11: ఆస్మాన్‌ఘడ్ జలమండలి డీజీఎంగా హస్మత్ అలీ బాధ్యతలు స్వీకరించారు. డివిజన్-2కు చెందిన నాగరాజు తాత్కలిక డీజీఎంగా కొనసాగుతున్న ఆయన స్థానంలో పాత మలక్‌పేట సెక్షన్ మేనేజర్‌గా పనిచేస్తున్న హస్మత్ అలీకి బుధవారం రాత్రి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో గురువారం అస్మాన్‌ఘడ్ డివిజన్ డీజీఎంగా బాధ్యతలను స్వీకరించారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

కందుకూరు, అక్టోబర్ 11: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లయన్స్ క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ డాక్టర్ పి.మహేంద్ర కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కందుకూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ ప్రాగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సురుసాని విఠల్‌రెడ్డి, కోశాధికారి కుంచకూరి వెంకటేశ్వర్లు గుప్తా, ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్ రవికుమార్, అయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

సహకార సంఘాల బలోపేతానికి కృషి

కందుకూరు, అక్టోబర్ 11: సహకార సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్నట్లు జిల్లా సహకార అధికారి సుధాకర్ తెలిపారు. సూపరింటెండెంట్ నాగేశ్వర్‌రావు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ మాధవరెడ్డిలతో కిలిసి శుక్రవారం సహకార సంఘాన్ని సందర్శించి.. రికార్డులను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, డైరెక్టర్ పొట్టి ఆనంద్, సీఈఓ నిమ్మ యాదగిరిరెడ్డి, సిబ్బంది మహేశ్, శంకరి పర్వతాలు, మంచాల రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రేక్షకులను అలరించిన దసరా కవితలు, పాటలు

కూచిపూడి నృత్య ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన నృత్య కళాకారిణులను సత్కరిస్తున్న వైఎస్ఆర్ మూర్తి తదితరులు

సైదాబాద్, అక్టోబర్ 11: దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సైదాబాద్ లక్ష్మినగర్ కాలనీలోని శ్రీవేంకటేశ్వస్వామి ఆలయం, వైఎస్ఆర్ మూర్తి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా పాటలు, కవితల కార్యక్రమం ప్రేక్షకులను ఎంతోగానూ అలరించాయి. ఈ సందర్భంగా సిలికాన్ ఆంధ్ర ప్రొఫెసర్ డాక్టర్ వేలూరి సుమిత్ర మాట్లాడుతూ.. దసరా పాటలు, కవితలు మన పూర్వవైభవాన్ని గుర్తు చేస్తున్నాయని, కూచిపూడి నృత్య కళాకారిణులు తమ నృత్య సంప్రదాయంతో చక్కని ఆహభావాలు ప్రదర్శించారని ప్రశంసించారు. చక్కని నృత్య ప్రదర్శన ఇచ్చిన డాక్టర్ మనస్విని, ములుగు వర్ష, కావేరి ప్రేక్షకులను ఆకట్టుకున్న వారికి నాట్య శోభిత బిరుదులతో వైఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ వైఎస్ఆర్‌మూర్తి సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రావ్య మృదుల, అరుణ శ్రీనివాస్, కవులు రాంకిషన్, తరునురి అన్నపూర్ణ, మంజుల, అనంత రామకృష్ణ, టి.సుబ్బలక్ష్మి, ప్రసాద్, రాణి, శ్రీలక్ష్మి, కాశిబాబు, సుభద్ర, వెంకటేశ్వర్లు తమ కవితలను వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణాధికారి భాను ప్రసాద్, ఓఎస్ఆర్ మూర్తి, ఎన్. ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

తెగని చెత్త పంచాయితీ

చెత్త డంపింగ్ యార్డుపై ముదురుతున్న వివాదం

- చెత్త డంపింగ్ యార్డుకు స్థలం కేటాయింపు
- రూ.4కోట్లతో రీసైక్లింగ్ మిషన్ల ఏర్పాటు
- నాలుగు సంవత్సరాల తర్వాత అభ్యంతరం తెలుపుతున్న కుర్మల్‌గూడ వాసులు
- నోరుమెదపని బడంగ్‌పేట పాలకవర్గం
- ముదిరిన చెత్త వివాదం

బడంగ్‌పేట, అక్టోబర్ 11: చెత్త పంచాయితీ తెగడం లేదు. చిలికి చిలికి గాలివానగా మారింది. నాలుగు సంవత్సరాల క్రితం బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కుర్మల్‌గూడ రెవెన్యూ పరిధిలో చెత్త డంపింగ్ యార్డు కోసం స్థలం కేటాయించారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ నుంచి చెత్త రీసైక్లింగ్ మిషన్ ఏర్పాటు చేశారు. అందుకు దాదాపు రూ.4కోట్ల పైచిలుకు ఖర్చు అయింది. చెత్త రీసైక్లింగ్ మిషన్ ఏర్పాటు చేసి నాలుగు సంవత్సరాలు కావస్తుంది. చెత్త రీసైక్లింగ్‌తో పాటు వర్మి కంపోస్టు కూడా తయారు చేశారు. తడి పొడి చెత్తను వేరు చేసి ఎరువులను తయారు చేసి హరితహారం ద్వారా నాటిన మొక్కలకు ఉపయోగించారు. కొని సంతవ్సరాల నుంచి సజావుగానే జరిగింది. వారం రోజుల నుంచి చెత్త సమస్య తెరమీదకు వచ్చింది. చెత్త కుర్మల్‌గూడలో వేయడానికి వీలు లేదంటూ స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దీంతో అధికారులకు స్థానికుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. ఎట్టి పరిస్థితుల్లో చెత్త వేయనివ్వమని స్థానికులు అడ్డుపడుతున్నారు. గతంలో ఉప్పల్, జవహర్‌నగర్‌కు ఇక్కడి నుంచి చెత్తను తరలించారు. ప్రస్తుతం అక్కడ కూడా చెత్త వేయనివ్వడం లేదని చెత్త ఆటోల యజమానులు పేర్కొంటున్నారు. దీంతో గత వారం రోజుల నుంచి చెత్త సమస్య తార స్థాయికి చేరింది. చివరకు కాలనీల్లో ఉన్న చెత్తను సేకరించి చెత్త వాహనాలు బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు పెట్టి నిరసన తెలిపారు. అయినా కూడా బడంగ్‌పేట మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు మౌనంగా ఉండటానికి కారణం ఏమిటన్న సందేహాలు వస్తున్నాయి. బడంగ్‌పేటలో ఏదైన సమస్య వస్తే రెక్కలు కట్టుకొని వచ్చి రాద్ధాంతం చేసే పెద్ద మనుషులు చెత్త పంచాయతీని ఎందుకు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. చెత్తలో ఏముందని ఇన్వాల్ కావడం లేదా? గ్రామస్తుల నుంచి వ్యతిరేఖత వస్తుందని వెనక పట్టు పడుతాన్నారా? అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చెత్త ఆటోలు రాకుండా అడ్డుకుంటున్న కుర్మల్‌గూడ వాసులకు పాలకవర్గ సభ్యులు ఎందుకు నచ్చచెప్పడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. చెత్త సమస్యను పరిష్కరించక పోతే కాలనీల్లో చెత్త పంచాయతీ తారా స్థాయికి చేరే ప్రమాదం లేకపోలేదు. పాలకవర్గ సభ్యులు అధికారులపై వదిలేసి చేతులు దులుపు కొంటున్నారు. చెత్త పంచాయితీ ఎప్పుడు తెగుతుందో వేచి చూడాలి ఇక.

చెత్త ఎక్కడ వేయాలో చెప్పండి: కమిషనర్

ప్రభుత్వం కేటాయించిన చోటనే చెత్త వేస్తాం. ఎవరికి వారు చెత్త వేయకూడదు అంటే ఎట్లా, చెత్తను అక్కడ డంప్ చేసి పెద్ద వాహనాల ద్వారా తరలిస్తాం. అవసరమైతే పోలీసులకు ఫిర్యాదు చేస్తాం. అనవసరంగా స్థానికులు సమస్యను రాద్ధాంతం చేస్తున్నారు. చెత్త బండ్లను ఆపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.